క్లుప్తంగా

విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలి



డిగ్రీ కాలేజీలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

గణపవరం: ప్రతి విద్యార్థి చదువుతో పాటు నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.నిర్మలకుమారి అన్నారు. మంగళవారం డిగ్రీ కాలేజీ ఇంక్యుబేషన్ సెంటర్, ఇన్‌క్లూసివ్ సెంటర్ల ఆధ్వర్యంలో ఆవిష్కరణాంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు సమాజంలో సృజనాత్మకత, ఆవిష్కరణ, వ్యాపార స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వరూపరాణి, సీహెచ్ అనూరాధ, జీవీ శారదా దేవి, కేవీ గణేష్ కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో ఎరువుల తనిఖీ



ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి బాషా

పెదవేగి: పెదవేగి సొసైటీ పరిధిలోని రైతులకు ఎరువులను పంపిణీ సక్రమంగా ఉండాలని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్‌బాషా అన్నారు. మంగళవారం పెదవేగి సొసైటీని ఆకస్మికంగా సందర్శించి ఎరువుల బ్యాలెన్స్, స్టాక్ బుక్స్, బిల్ బుక్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎరువులను ఇతర జిల్లాలకు రవాణా చేయకూడదని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరా పారదర్శకంగా, సమయానికి జరిగేలా అన్ని అవుట్‌లెట్లు సహకరించవలసిందిగా సూచించారు.

యూరియాను అవసరం మేరకు వాడాలి

ఉంగుటూరు: యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా అన్నారు. మంగళవారం కైకరంలో రైతు సేవా కేంద్రంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరం లేకపోయినా యూరియాను రైతులు నిల్వ చేయొద్దని దాని వలన కృత్రిమ కొరత ఏర్పడే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి రైతూ విధిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. పళ్ల తోటలకు ప్రభుత్వం 40 శాతం రాయితీ ఇస్తోందని వివరించారు. కౌలు రైతులు గుర్తింపు కార్డులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి అమరనాథ్, దీక్షిత్, సర్పంచి సలగల గోపి, ఎంపిటిసి సత్యవతి, పార్టీ ప్రెశిడెంటు ఎగ్గిన పెద బాబు తదితరులు పాల్గొన్నారు.

ముంపు పొలాల పరిశీలన



ముంపు పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

ఉంగుటూరు: మండలంలో ముంపుకు గురై నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వానికి త్వరలో నివేదిస్తామని తహసీల్దార్ పూర్ణ చంద్ర ప్రసాద్, ఎంపీడీవో రాజ్‌మనోజు వెల్లడించారు. మంగళవారం ముంపుకు గురైన పొలాలను మరోమారు పరిశీలించారు. అధికారులు వచ్చారని తెలుసుకున్న రైతులు పరుగున అధికారులను కలుసుకొని వారి ఆవేదనను వెలిబుచ్చారు. కాకర్లమూడి, రామవరం గ్రామాల్లో పర్యటించి, రైతులతో మాట్లాడారు. రైతులు తమ గోడును ఏకరవు పెట్టారు. పెట్టుబడి పెట్టి పెద్ద మొత్తంలో నష్టపోయామని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ఎస్ ప్రవీణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

హామీల అమలు కోరుతూ ఉద్యమం



పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలయ్యే విధంగా ఉద్యమం చేపట్టనున్నట్టు ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ తెలిపారు. సోమవారం ధర్మన్న స్మారక భవనంలో జంగారెడ్డిగూడెం డివిజన్, ప్రైవేటు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం యూనియన్ అధ్యక్షులు తీయ్యాల గణేష్ అధ్యక్షత నిర్వహించారు. రమణ మాట్లాడుతూ ఈ నెల14న నిడదవోలులో నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి జిల్లా స్థాయి విస్తృత నిర్మాణ జరుగుతుందని తెలిపారు. తాపీ, కార్పెంటర్, పెయింటర్, ఎలక్ట్రీషన్ ప్లంబర్ తదితర 33 రకాల నిర్మాణ కార్మికులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకులు కోట శివకృష్ణ, బాలిన ధర్మరాజు, ఎరుబండి వీర్రాజు, తారిపిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో చిరస్థాయిగా రాజన్న

- వాడవాడలా మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి
- పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఉంగుటూరు: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన సువర్ణ అధ్యాయం లాంటిందని వైఎస్ఆర్ ఆ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు ఎంతో ఆనందంగా ఉన్నారని పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. మంగళవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఆయా గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉంగుటూరు పంచాయతీ ఆఫీసు సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు పుప్పాల వాసుబాబు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళుర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మరడమంగరావు, అడపా శ్రీను, మరడ రమావతి, పైడి అరుణకుమార్, ఆరవెల్లి మహాలక్ష్మి, బందారు నాగరాజు, యెలిశెట్టి పాపారావు బాబ్జి, రాయిలక్ష్మి, మనసాల నాగమణి, కరణం బుజ్జి, ముత్తా బుజ్జి, నందారపు అప్పలరాజు, వినాయకరావు, ఆకలు రాజు పుప్పాల గోపి, నక్క శ్రీను, కొరిపల్లి శ్రీను, ప్రభాకరరావు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్

భీమడోలు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జనహృదయ నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతి ఒక్కరి గుండెల్లో కొలువై ఉన్నారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎంపీపీ కనమాల రామయ్య కోరారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం భీమడోలు, ఆర్జావారిగూడెం, లింగంపాడు, కోడూరుపాడు, దుద్దేపూడి, గుండుగొలను, కురెళ్లగూడెం, అంబర్‌పేట, ఎంఎం పురం, ఆగడాలలంక, వడ్లపట్ల, పాతూరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలను పునికిపుచ్చుకున్న వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేశారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు, ఏన్నో సంస్కరణలు చేసారని, ఆ సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, అనేక రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలవుతున్నాయన్నారు. మడమ తిప్పని, మాట తప్పని నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు త్రిలోదకాలిచ్చిందన్నారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. తొలుత వైఎస్సార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు పాము సునీతా మాన్‌సింగ్, రావిపాటి సత్య శ్రీనివాస్, ముళ్లగిరి జాన్సన్, పసుపులేటి సత్యనారాయణ, మద్దుల రాజా, రామకుర్తి నాగేశ్వరరావు, చిలువూరి సత్యనారాయణరాజు, ఆళ్తి శ్రీనివాస్, తుమ్మగుంట రంగ, ముదుండి సూర్యనారాయణరాజు, ఆళ్తి గోపి, గంటా శ్రీనివాసరావు, పాల్నాటి శ్రీను, అంబటి నాగేంద్ర ప్రసాద్, రామిశెట్టి శ్రీనివాసరావు, మద్దాల అప్పారావు, గుడివాడ సీతారామాంజనేయులు, కిలపర్తి భాస్కరరావు, చిలపర్తి రామారాయుడు, పీడీ రామారావు, సిద్దాబత్తుల పరమేశ్వరరావు, దాసరి దశకుమార్, కాలి రవి, సకల గోవింద్, వెజ్జు అన్నవరం, పెద్దిరెడ్డి భోగయ్య, బురకాయల కిరణ్, ఆళ్తి సురేష్, కొడవలి రవికుమార్, కూరపాటి రవి, చెక్కా విమల పుల్లయ్య, నున్నా నాగేశ్వరరావు, జంగం శివ, గొటికల మురళీ, నల్ల శ్రీను, జహీర్, సైదు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్ చెరగని ముద్ర

గణపవరం: అభివృద్ధి సంక్షేమ పాలనతో తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల మదిలో కలకాలం నిలిచి ఉంటారని పలువురు అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని గణపవరం వైఎస్ఆర్ ఇందిరమ్మ కాలనీలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దండు రాము, నడింపల్లి సోమరాజు శెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ చెరగని ముద్ర

పెదపాడు: ఎంతమంది పాలకులు మారినా చిరస్థాయిలో గుర్తుండేది మహానేత వైఎస్ రాజశేకర్‌రెడ్డి మాత్రమేనని పలువురు నాయకులు, వక్తలు కొనియాడారు. మంగళవారం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పెదపాడు మండల వ్యాప్తంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు (స్వీట్లు) మిఠాయిలు పంచి పెట్టారు. అప్పనవీడులో జరిగిన కార్యక్రమంలో పళ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు అప్పన ప్రసాద్, అప్పన పద్మావతి, బుద్దే రామసీత, చిన్నాల ఝాన్సీ, చిన్నాల ఏసుపాదం అక్కినేని రాజశేఖర్, గారపాటి భాస్కరరావు, రెడ్డి స్వర్ణకుమారి, కర్రె మరియమ్మ, కైలే శాంతి శిరీష, సంకాబత్తుల సుజాత, కాపా సునీత, తిర్లంగి జోజి, కత్తుల రవి కుమార్, అక్కినేని గోపీ చంద్ర దుర్గాప్రసాద్, గరికపాటి పాండురంగారావు, కత్తుల మాణిక్యాలరావు, పల్లపోతు సురేష్, నర్ని చింతయ్య, సిద్దాబత్తిన జోజమ్మ, మారుమూడి కృపామణి, బేతాళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ఆర్

దెందులూరు: చరిత్ర ఉన్నంత కాలం మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచి ఉంటుందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. మంగళవారం శ్రీరామవరం బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్‌తో పాటు పేద, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా పథకాలు అమలు చేసిన మహోన్నత వ్యక్తిగా డాక్టర్ వైఎస్సార్ సేవలను కామిరెడ్డి నాని కొనియాడారు. దెందులూరు మండల వ్యాప్తంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి, వైఎస్ఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు పోకల రాంబాబు, తొత్తడి వేదకుమారి, కట్టా ఏసుబాబు, కొలసు గణపతిరావు, బళ్ల విజయ్ కుమార్ (పండు), చల్లా మేరిరాజు, గోరిపర్తి శ్రీనివాస్, ముల్పూరి మాణిక్యాలరావు, తొత్తడి కృష్ణ, కమ్ముల మోహన్, వన్నెకూటి రాజు, గుంపుల గల్బార్, కొంగర అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ స్ఫూర్తి దాత వైఎస్ఆర్

నిడమర్రు: ప్రజా సంక్షేమానికి స్ఫూర్తి దాతగా ఉమ్మడి ఏపీ ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారని ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు ఆయన అభిమానులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ధనుకొండ ఆదిలక్ష్మి, సంకు సత్యకుమార్, సమయం వీరరాఘవులు, సంకు శ్రీనివాసరావు, కిలారి సత్యవతి రవిబాబు, వెల్లంకి నరేష్ సిరిపారపు శ్రీను, పత్తి భాస్కరరావు పాల్గొన్నారు.



ఉంగుటూరు: నారాయణపురంలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు



నిడమర్రు: బువ్వనపల్లిలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్



దెందులూరు: డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర కార్యదర్శులు



గణపవరం: వైఎస్సార్ కాలనీలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు



భీమడోలు: మహానేత వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కనమాల రామయ్య, నాయకులు



పెదపాడు: డాక్టర్ వైఎస్ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



పెదవేగి: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు



పెదవేగి: అన్నసమారాధన పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్ఆర్

పెదవేగి: ఎంత కాలం గడచినా ప్రజల గుండెల్లో నిరస్మరనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ తాతా రమ్య అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులు మహానేత వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంకన్నగూడెంలో వైఎస్సార్ సీపీ నేత సగ్గుర్తి జయరాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన నాయకులు, పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మేక లక్ష్మణరావు, మాజీ కొప్పాక సొసైటీ అధ్యక్షులు చళ్ళగొళ్ల భూస్వామి, మాజీ ఎంపీటీసీ టోకూరి స్వరూపారాణి , మండల పార్టీ అధ్యక్షులు జానంపేట బాబు, వైఎస్సార్‌సీపీ నేత వీరమాచినేని నాగబాబు, పర్వతనేని నాగయ్య, పరసా శివ, రెడ్డి హరిబాబు. పులవర్తి దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: చేబ్రోలులో వైఎస్ రాజశేఖరెడ్డి వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు



భీమడోలు: వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ తదితరులు



దెందులూరు: డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ శ్రేణులు

పోషకాహారంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

భీమడోలు: అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులకు అందించే పోషకాహారంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అన్నారు. సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరులోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగ్రుడ్ల స్టాక్ పాయింట్‌ను మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. గుడ్ల నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు నాణ్యతమైన పోష్టికాహారాన్ని అందించాలని, లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే పోషకాహారం ప్రమాణాలు నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ప్రాజెక్టును పీవోలు విధిగా పరిశీలించి, నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీ పి.శారద, పీవో ఎంఎస్ రాజశేఖర్, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్టాక్ పాయింట్‌లో కోడిగుడ్లను పరిశీలిస్తున్న జేసీ ధాత్రి రెడ్డి

అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపాలి

ఏలూరు (టూటౌన్): అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పటికీ పవర్ పేట రాజీవ్ స్నేహ వారధి (అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్)కి శాశ్వత పరిష్కారం చూపించటంలో కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డీఎన్‌వీడీ ప్రసాద్‌లు విమర్శించారు. సీపీఎం నగర కమిటీ సమావేశం వైఎస్ కనకారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. రవి, ప్రసాద్‌లు మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజీవ్ స్నేహ వారధి పేరుతో కోట్ల రూపాయలు ప్రజల సొమ్ము ఖర్చు పెడుతున్న అధికారులు శాశ్వత పరిష్కారం చూపించలేకపోయారని ఆరోపించారు. నిరంతరం నీటీ ప్రవాహం కారణంగా అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో ప్రయాణించే వాహనచోదకులు వాహన రిపేర్లు వచ్చి నష్టపోతున్నారని వివరించారు. ప్రతిరోజు భూమి నుంచి వస్తున్న నీరు తోడటానికి లక్షలు రూపాయిలు విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలు ఖర్చు పెట్టడానికి సిద్ధపడుతున్న పాలకులు శాశ్వత పరిష్కార మార్గాలు చూపలేకపోయారని తెలిపారు. సీపీఎం ఆధ్వర్యంలో రాజీవ్ స్నేహ వారధి సమస్య పరిష్కారానికి ఆందోళనకు దిగుతామన్నారు. సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి పంపన రవి కుమార్, వీవీవీఎస్ ప్రసాద్ అరుణ కుమారి, జి.రవికిషోర్, ఎస్ఎన్ రమేష్, జె.గోపి తదితరులు పాల్గొన్నారు.

ఇకపై స్వతంత్రంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్

ఏలూరు (టూటౌన్): ఇక నుంచి మున్సిపల్ వర్కర్ల యూనియన్‌ను స్వతంత్రంగా నిర్వహించుకుంటామని ఏలూరు నగర పాలక సంస్థకు చెందిన 600 మంది మున్సిపల్ కార్మికులు తీర్మానం చేశారు. ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు లావేటి కృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి అంగులూరి జానుబాబు మాట్లాడారు.

దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్ అందజేత

పెదపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థి రామాల హృతిక్ చరణ్‌కు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు వీల్ చైర్ అందించారు. సమగ్ర శిక్ష అందించిన ఈ వీల్ చైర్‌ను ఆ విద్యార్థి తండ్రి నాని ఎస్ఎంసీ చైర్మన్ వి.సుబ్రహ్మణ్యం సమక్షంలో అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దివ్యాంగ విద్యార్థికి వీల్‌చైర్‌ను అందజేస్తున్న హెచ్ఎం వెంకటేశ్వరరావు

కాషాయ వర్ణంలో శ్రీమన్మహా గణనాథుడు

భీమడోలు: మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాల్లో మంగళవారం గణనాథుని ఊరేగింపులు, నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. లంబోదరుడిని ట్రాక్టర్లపై ఉంచి తీన్‌మార్ డప్పు వాయిద్యాలతో డీజే సౌండ్స్‌లో యువకులు నృత్యాలు చేస్తూ బాణసంచా కాల్పులతో ఊరేగించారు. భీమడోలులోని గణపతి సెంటర్‌లోని శ్రీమన్మహా గణనాథుని ఉత్సవాల్లో ఏడో రోజు స్వామి వారు భక్తులకు సంప్రదాయ కాషాయ వర్ణంలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో యర్రంశెట్టి శివ, వెజ్జు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో గణనాథుడు

రాజవరంలో దగ్ధమైన ఇల్లు

కొయ్యలగూడెం: రాజవరం గ్రామంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఓ కుటుంబం నిరాశ్రయులైంది. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం దుగ్గిరాల రామారావు ఇంటిలో ఆయన కుమార్తె భవాని వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ ట్యూబ్ ఊడిపోవడంతో మంటలు వ్యాపించాయి. ఇంటిలోఉన్న సుమారు రూ.5లక్షలు విలువైన సామగ్రిదగ్ధమైంది. అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేసినప్పటికీ సకాలంలో చేరుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు

నిడమర్రు: మండలంలోని అడవికొలను పోశెట్టి రామ్మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు పుప్పాల మెహర్‌కుమార్ రూ.25 వేల వ్యయంతో ఐడీ కార్డులు అందజేశారు. 300 మంది విద్యార్థులకు కార్డులు అందజేసిన దాతకు హెచ్ఎం అందే రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ శ్రేణి సహాయకుడు బొండా నర్సింహమూర్తి, జేఏ కాకిలేటి శ్రీనివాస్, సంకు కృష్ణ మోహన్ పాల్గొన్నారు.



ఐడీ కార్డులను హెచ్ఎంకు అందజేస్తున్న దాత